క్లుప్తంగా

బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ ఉపాధ్యక్షుడిగా హసన్ సలీం



నల్లగొండ టౌన్ : బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ ఉపాధ్యక్షుడిగా హసన్ సలీం నియమితులయ్యారు. ఈ సందర్భంగా హసన్ సలీం మాట్లాడుతూ తనను ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. హసన్ నియామకంపై డాక్టర్ ఏఏఖాన్, నేతాజీ, హసన్ కలీం, ఖాజా అజీబుద్దిన్, రియాజుద్దిన్, వాహిద్, ఆసీఫ్, అలీంలు అభినందనలు తెలిపారు.

ప్రోత్సాహకం అందజేత



నగదు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చండూరు : అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన శిర్దేపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి గంట గీతకు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రూ.15,000 వేల ప్రోత్సాహకం అందించారు. గీత ఇటీవల మధ్యప్రదేశ్‌లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ తరుపున ఆడి ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. ఏప్రిల్ 6 నుంచి నేపాల్‌లో జరిగే కబడ్డీ పోటీలకు భారతదేశం తరుపున ఆడబోతుంది. గంట గీతది నిరుపేద కుటుంబం కావడంతో ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ అధినేత కస్తూరి చరణ్ ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, గంట రాము, మారగోని శ్రవణ్‌కుమార్, పేసర్ల హరీశ్, కారింగు సాయికుమార్, కనగాని లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా మాస కల్యాణం



మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, సురేశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, సతీష్‌శర్మ, అర్చక బృందం వేద మంత్రాలతో స్వామివారి కల్యాణం నిర్వహించారు.

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో..

గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణం నిర్వహించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీనీలకంఠ రామస్వామి రథోత్సవం



పూజలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తలు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడలో శ్రీనీలకంఠ రామస్వామి రథోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. వంశపారంపర్య ఆలయ ధర్మకర్తలతోపాటు ప్రజలు రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి కట్నకానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు సిరప్రగడ ఆనంద్‌రావు, నరేందర్‌రావు, శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, దేశిడి సురేందర్‌రెడ్డి, రాపోలు యాదగిరి, జాల వెంకటేష్, రవీందర్‌రావు, రాజేందర్‌రావు, అనంతరావు, వినోద్‌రావు, సుంకరి మల్లేష్, ఉరిపక్క మహేందర్, ఆలయ అర్చకులు వెంకటాచారి, ఆకారపు శ్రీనివాస్, ఎల్లేష్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు నేడు వడ్డీ రాయితీ విడుదల

మర్రిగూడ : బ్యాంకు లింకేజీ ద్వారా 2018–19, 2019–20 సంవత్సరాల్లో రుణాలు పొంది సక్రమంగా చెల్లించిన మర్రిగూడ మండలంలోని 728 మహిళా సంఘాల సభ్యులకు రూ.1,48,5000 వడ్డీ రాయితీలను నేటి నుంచి నేరుగా సభ్యురాలి ఖాతాలో జమ చేయనున్నట్లు మర్రిగూడ ఐకేపీ ఏపీఎం సంకు హరి మంగళవారం తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళకు రాయితీ చెల్లిస్తోందని పేర్కొన్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

చిట్యాల : పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయ 20వ వార్షికోత్సవాన్ని బుధవారం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, క్షీరాభిషేకం, స్వస్తి వాచనం, మండపారాధన, దుర్గా హోమం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆనందోత్సాహాలతో హోలీ వేడుకలు



చిట్యాల : గుండ్రాంపల్లి గ్రామంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు



క్లాక్‌టవర్ సెంటర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల, తదితరులు



నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో హోలీ సంబరాలు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ జిల్లా కేంద్రంలో హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నాపెద్దా అందరూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. క్లాక్ టవర్ సెంటర్ వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్‌రెడ్డి నివాసం వద్ద హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇండోర్ స్టేడియం వద్ద జరిగిన వేడుకల్లో బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కొండల్‌రావు, టీఎన్‌జీఓ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ క్రైం : హోలీ జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ అపూర్వరావు అన్నారు. మంగళవారం ఎస్పీ తన క్యాంపు కార్యాలయంలో పోలీస్ సిబ్బందితో కలిసి హోలీ ఆడారు. రంగులు సహజ సిద్ధంగా ఉండాలని, రసాయన రంగులను చల్లుకోవడం ద్వారా ఆరోగ్యానికి హాని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రసాద్‌రావు, డీఎస్పీలు నర్సింహారెడ్డి, సురేష్, సీఐలు చంద్రశేఖర్ రెడ్డి, గోపి, నర్సింహ, స్వర్ణన్‌రాజు జయరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం హోలీ సంబరాలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలను వేర్వేరుగా జరుపుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. సాయి మందిరం ఆధ్వర్యంలో సాయినాథుడికి హోలీ ఉరేగింపు నిర్వహించారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు మంగళవారం హోలీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, యువకులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డప్పుచప్పుళ్ళు, కోలాటాలు వేస్తూ ప్రదర్శన నిర్వహించారు.

మర్రిగూడ : మండల వ్యాప్తంగా మంగళవారం హోలీ సంబరాలను యువత, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

కట్టంగూర్ : హోలీ వేడుకలను మంగళవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : హోలీ వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలు వేడుకల్లో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మునుగోడు : మండలవ్యాప్తంగా మంగళవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీ బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్ తోపాటు పలువురు యువకులు ఎస్ఐ సతీష్‌రెడ్డితో హోలీ ఆడారు.

చిట్యాలలో..

చిట్యాల : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం హోలీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. గుండ్రాంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు.

శాలిగౌరారం : మండలంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువకులు, చిన్నారులు, మహిళలు, ప్రజాప్రతినిధులు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

చండూరు : చండూరు, గట్టుప్పల మండలాల్లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. చండూరులో సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ నవీన్ కుమార్, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు.



నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో..



నల్లగొండ బీట్ మార్కెట్ వీధిలో..



నల్లగొండ : వేడుకల్లో టీఎన్‌జీఓ నాయకులు



నకిరేకల్‌లో వేడుకల్లో పాల్గొన్న దైద రవీందర్



నల్లగొండలోని శ్రీరాంనగర్ కాలనీలో..



కట్టంగూర్ : హోలీ వేడుకల్లో జెడ్పీటీసీ



శాలిగౌరారంలో..



మునుగోడులో..



మర్రిగూడ : రాంరెడ్డిపల్లిలో



చండూరు : సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్‌తో హోలీ ఆడుతున్న ప్రజాప్రతినిధులు



నల్లగొండలో హోలీ ఆడుతున్న మహిళలు



నల్లగొండలోని పూజిత అపార్టుమెంట్ వద్ద..



నల్లగొండ : హోలీ వేడుకల్లో డ్రమ్స్ వాయిస్తున్న చాడ కిషన్‌రెడ్డి



వేడుకల్లో పాల్గొన్న నల్లగొండ ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, తదితరులు



నల్లగొండలోని స్వర్ణ ప్యాలెస్ వద్ద..



నార్కట్‌పల్లి : సంబరాలు జరుపుకుంటున్న యువకులు



వేడుకల్లో పాల్గొన్న పిల్లి రామరాజు, తదితరులు



వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ అపూర్వరావు, అదనపు ఎస్పీ, సిబ్బంది

నేడు మహిళా దినోత్సవం

మునుగోడు : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని బుధవారం మునుగోడులోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని మహిళలతో కలిసి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోపాటు జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధితుడికి చేయూత

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల అశోక్ కుమారుడు బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.10వేలను ఎంపీటీసీ సిలివేరు విష్ణుతో పంపించగా.. మరో రూ.5వేలు ఎంపీటీసీ విష్ణు కలిపి మొత్తంగా రూ.15వేలు అందజేశారు. ఆయన వెంట సిరగోని హరినాథ్, కర్నాటి శివ, ఐతరాజు గణేశ్, సురేష్, రాధాకృష్ణ, మహేష్, శ్రీను, సైదులు, కొండలు, శ్రీకాంత్, మల్లేష్, మహేష్‌లు ఉన్నారు.

కుక్కల దాడిలో 26 గొర్రె పిల్లల మృతి



మృతిచెందిన గొర్రెల వద్ద విలపిస్తున్న కాపరులు

నకిరేకల్ : కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతిచెందాయి. ఈ ఘటన నకిరేకల్ మండలం వల్లాభాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని తీరుపారి వీర సోములు, తీరుపారి నగేష్, తీరుపారి రాజులకు చెందిన కాపరులు రోజు వారీగా మంద నుంచి గొర్రెలను మేత కోసం తోలుకెళ్లారు. ముగ్గురికి చెందిన గొర్రెపిల్లలను ఒకే మందలో ఉంచి వెళ్లారు. మందలోకి కుక్కలు ప్రవేశించి వాటి మీద దాడి చేయడంతో 26పిల్లలు మృతిచెందాయి. సంఘటన స్థలాన్ని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, యాదవ సంఘ నాయకులు కొమ్మనబోయిన సైదులు సందర్శించారు. ప్రభుత్వ పరంగా సహాయం చేయాలని కోరారు.

రాజగోపుర ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

శాలిగౌరారం : మండలకేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ముఖద్వార రాజగోపుర కలశ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం రాత్రి ప్రారంభమయ్యాయి. మరో రెండురోజులపాటు జరుగనున్న ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రుత్వికరణం, రక్షాబంధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, మూర్తికుంభావాహన, వాస్తుహోమం, వాస్తుబలి పూజా కార్యక్రమాలు జరిగాయి. బుధవారం ఆరాధన జపపారాయణాలు, హోమాలు, పంచవిశంతి కలశస్థాపన, జలాధివాసం, అభిషేకాలు, ఛాయాదివాసములు, గురువారం ఆరాధన హోమాలు, కళాన్యాసం, జీవతత్వన్యాసహోమం, రత్నన్యాసం, రాజగోపార కలశ ప్రతిష్ఠాపన, దృష్టికుంభం, కూష్మాండబలి, మహాపూర్ణాహుతి, మూర్తికుంబాభిషేకం, శాంతి కళ్యాణం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు జరుగనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు తెలిపారు. రాజగోపురాన్ని రామగిరి గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు చామల రాంరెడ్డి–సృజన వారి కుమారుడు చామల వీరేశ్‌రెడ్డి–వాణి దంపతులు దాతృత్వంతో నిర్మించినట్లు ధర్మకర్తలు తెలిపారు.

అగ్రికల్చర్ కార్యాలయంలో అందరూ మహిళలే



కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఓ స్పందన, ఏఈఓలు

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి



ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించాలి. బాల్యం నుంచే తల్లిదండ్రులు ఆడపిల్లలు రాణించేలా చొరవ చూపాలి. సమాజంలో రోల్ మోడల్‌గా ఎదిగేందుకు కృషిచేయాలి. ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

-ఆవుల స్పందన, మండల వ్యవసాయాధికారిణి

మర్రిగూడ : మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో ఉద్యోగస్తులంతా మహిళామణులే. మండల వ్యవసాయాధికారిణి ఆవుల స్పందన ఐదేళ్లుగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. మండలంలోని ఏడు క్లస్టర్లకుగాను ఆరు క్లస్టర్లలో ఏఈఓలు(వ్యవసాయ విస్తరణ అధికారులు) మహిళలే ఉన్నారు. మరో క్లస్టర్ ఖాళీగా ఉంది. ఏఈఓలు సుజాత, శ్రీలత, పావని, రాధిక, సంతోష, ఉమా మండలంలో పురుషులకు దీటుగా తమ విధులు నిర్వహిస్తున్నారు. మహిళలు అయినప్పటికీ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

అధికారులు మారినా.. పేరు మార్చలే !

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి ఎంపీడీఓగా పనిచేసిన సాంబశివరావు బదిలీ అయి ఏడాదిన్నర అవుతున్నప్పటికీ నేటివరకు నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సమాచార హక్కు అప్పిలేట్ అధికారిగా ఆయన పేరు తొలగించలేదు. ప్రస్తుతం ఎంపీడీఓగా యాదగిరి కొనసాగుతున్నారు.



నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

నకిరేకల్‌లో హోలీ వేడుకల్లో ఉద్రిక్తత



హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి



వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వీరేశం

- పోటాపోటీగా ఎమ్మెల్యే చిరుమర్తి, మాజీ ఎమ్మెల్యే వీరేశం ర్యాలీలు

నకిరేకల్ : హోలీ వేడుకల సందర్భంగా నకిరేకల్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో మంగళవారం హోలీ వేడుకలు ఉద్రిక్త వాతావరణం మధ్య పోటాపోటీగా సాగాయి. బీఆర్ఎస్ పార్టీలోని రెండు వర్గాలు తమ బల ప్రదర్శన చూయించుకునేందుకు పోటీ పడ్డారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన అనుచరులతో డీజే సిస్టంతో మూసీ రోడ్డులో ఉన్న తన క్యాంపు కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్‌కు ర్యాలీగా బయలుదేరారు. మరోవైపు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తన అనుచరులతో ర్యాలీగా పన్నాలగూడెంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరారు. రెండు వర్గాల ర్యాలీలు మెయిన్ సెంటర్‌కు చేరుకున్నాయి. ఇరువర్గాల అనుచరులు మెయిన్ సెంటర్‌లో పోటాపోటీగా నృత్యాలు, నినాదాలతో హోలీ సంబరాలు చేసుకున్నారు. మెయిన్ సెంటర్ రెండు వర్గాల అనుచరులు ఒక్కసారిగా రావడంతో వారిని అదుపు చేయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ముందస్తుగా నకిరేకల్ రూరల్ సీఐ రాఘవరావు, ఎస్ఐలు రంగారెడ్డి, శంకర్, గోపి కృష్ణ, కట్టంగూరు, కేతేపల్లి నుంచి కూడా పోలీసు సిబ్బంది తరలివచ్చి ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగకుండా జాగ్రత్త వహించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వీరేశం రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా ఎమ్మెల్యేపై ఘాటుగా విమర్శలు చేశారు.

ఇరువర్గాల అనుచరుల ఫిర్యాదు

నకిరేకల్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే అనుచరులు ఒకరిపై మరొకరు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నుంచి ప్రాణ భయం ఉందని తనకు రక్షణ కల్పించాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హోలీ వేడుకల్లో భాగంగా కేతేపల్లి, కట్టంగూరు, నకిరేకల్ మండలాల నాయకులంతా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ర్యాలీగా వెళ్లామని, అటుగా వస్తున్న మాజీ ఎమ్మెల్యే తమను చూసి వందల మంది సమక్షంలో బెదిరించే విధంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వీరేశం అనుచరుడు కేతేపల్లి మండల ఇనుపాముల ఎంపీటీసీ బొజ్జ సుందర్ కూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ర్యాలీగా వెళ్తుండగా మెయిన్ సెంటర్‌లో మార్కెట్ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి తమను చూసి బెదిరించే విధంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు.

మహిళా ఉద్యోగుల ఆటాపాట



మహిళా దినోత్సవంలో నృత్యం చేస్తున్న మహిళలు



మ్యూజికల్ చైర్ ఆట ఆడుతున్న మహిళలు



నల్లగొండ టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు పాటలు, ఆటలు, క్విజ్, మ్యూజికల్ చైర్, అంత్యాక్షరి పోటీలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.దుర్గామల్లేశ్వరి, బి.కవిత, వెల్లంకి మాధవి, టి.రమాదేవి, ఎస్.సోమేశ్వరి, అనురాధ, వరలక్ష్మి, రేణుక, వెంకటరమణ, కె.శైలజ, ఎండీ.ముజిబుద్దిన్, కంచనపల్లి కిరణ్‌కుమార్, కె.దయాకర్‌రావు, ఆకునూరి లక్ష్మయ్య, వంగూరు భాస్కర్, మనోజ్, సైదులునాయక్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.